# నేనూ నా క్యాప్టెన్

"డి. సి. పి. ఊడుత్తుండా. దాన్ని తగలెయ్య డూటీ. ఈ డూటీ పడ్డది, నాకాయాళ. పక్కనే కంపెనీ ఆపీచు డూటీ సరీంగా సెయ్యకపోతే ఆపీచు తడికె కంతల్లోంచి చూత్తూంటాడు క్యాప్టెన్‌సాబు. మాలావుమడిసిలే! గుండెల్లో గుమ్మడి గింజలు లెక్కెత్తాడు." అని లాన్స్ నాయిక్ మాణిక్యంతో చెప్పడం ఆరంభించాడు, ఏదో సొద లబ్డికె లబ్బన్న. అంటూ ఆవలిచ్చాడు.

"ఆ రోజు మధ్యాన్నం ఎందుకురా ఆడర్లీ రూమ్ పోయావ్ ?" అని అడిగాడు మాణిక్యం.

"ఆ యవారమే ఇపుడు సెప్పేది....నేనూడుత్తుంటే ఒరేయి లక్ష్మీకె ఇట్రా అని పిలిశాడు క్యాప్టెను. అసలు నాపేరు లచ్చన్న—నీకు తెల్సుగా! ఈ యదవలంతా కలిసి లక్ష్మీకె లచ్చన్నని పిలుత్తుండారు. క్యాప్టెను అదీలేదు. ఇదీలేదు, లక్ష్మీకె అనే పిలుత్తాడు. నాకు శాన్నాళ్ళనుంచీ కోపంగానే ఉంది— ఒక్కరోజు పేలుదామనుకున్నా."

"లక్ష్మీకే! నిన్ను చాలాదినాలనుంచీ వాచ్ చేస్తున్నా !...." అన్నాడు క్యాప్టెనుసాబు. నాకు చిగ్గొచ్చింది. రికమెండు చేత్తాడేమో అనుకున్నా.

"ఎందుకంటే కొన్నాళ్ళనుంచీ నీకు పిచ్చెత్తుతున్నదేమో అని పిస్తున్నది...."

"అదేంది సార్ ?" అన్నాను.

"లేకపోతే డి. సి. పి. స్తంభాలన్నిటికీ ఆ రంగులేమిటి ? వచ్చీరాని ఆ అక్షరాలేమిటి? నీ మొఖం తగలేస్తే నాగది దగ్గిరేగదా నీ బాషా! అక్కడ వెధవ సంగీతాలేమిటీ ?" అన్నాడు.

"బిక్కమొగం ఏశాను. కాస్సేపు ఆలోచించాను. రోసం వొచ్చింది. ఏందీ ? నాలుగేండ్లనుంచీ మచ్చలేకుండా పనిజేత్తుండా, ఇప్పుడొచ్చి నోళ్ళు ఈళ్ళు వన్నెలెట్టి చూపిత్తుండారే. ఈ యవారాన్ని ఉల్టాసెయ్యాలి అనుకున్నా. బియ్యం గియ్యం పోయింది. క్యాప్టెనుకు ఎదురూంగా కుర్చీలో కూకున్నా. బల్లమీద ఆయన సిగరెట్టు డబ్బాలోంచి వకటి తీశా. ఎలిగించా. రెండు గుక్కలు వదిలా చూత్తూనే ఉన్నా ఆయన మనస్సులో కంగారడటం. ఆయన కళ్ళల్లో గాడిపొయి నిప్పులు, గాలి లేకుండానే యెలిగిపోతుండై. అయినా యనక్కుపోగూడదనుకున్నా.

"క్యాప్టెను!" అన్నాను. "నేను నిజంగా పిచ్చెత్తినోడ్నే అయితే అది నీవల్ల, నీ కంపెనీలో వాళ్ళవల్ల జరిగిందనుకో!" అన్నాను. నాటకం యాసం యేశేవాడల్లే దబాయించి సూశాను.

ఏండైన అంటాడేమో అని కాస్సేపూరుకున్నా. చాలా సేప్ప దగ్గాడు గాని ఏం అన్లా! మళ్ళీ ఆరంభించాను.

నా బాషా సూడు. నీ కొక్కడికీ ఉన్న బాషాకన్న సిన్నది. అందులో ఇరవై నలుగురు మడుసులా! పొద్దత్తమానం పనిసేసి సచ్చి తిరిగొత్తే అక్కడే భోజనం అక్కడే ఆడుకోడం ఆఖరి కక్కడే నిద్ర. ఇరవై నలుగురా? మొన్నాది వారం అంతా ఉండారు. నా ట్రంకు దగ్గిరకు పోడానికి గంటన్నర పట్టింది. బాస్కెటుబాలు ఆట్టంలో గోలుదగ్గిరి కెళ్ళినట్టా! సడే! అదట్టా ఉంచు. పొద్దున్నే చా కోసం కిచనుకుపోతే....?

క్యాప్టెను మొగాన కోపం పోయింది. కొంచెం నవ్వు మొగం పెట్టాడు. ఇంకా ధైర్యం వొచ్చింది....నే సెప్పేదాన్లో అబద్దం అవగింజంతైనా లేదు. కిచనుదగ్గిర చా కోసం ఏంపోట్టాటలు! కాళ్ళల్లోంచి దూరిపోయి తెచ్చుకోవాలి. కణతలు కందిపోతాయి. సడే! బోజనమో. ఇంతన్నం ఇంత కూటూ; అన్నంనిండా రాళ్ళే....ఆ కూటులో ఏం యాత్తాడో యేపే ఆడికి గూడా తెలీదనుకుంటా.

సాయంతరం పని సేసీసేసీ వచ్చామయ్యా! ఏం లాబం ఒక్కటే కుళాయి. ఎనబై ఎనిమిదిమంది సానం సెయ్యాలి. బెల్ కొట్టేప్పటికి రోలు కాలు. హాజరు కాకపోతే ప్యాక్‌డ్రిల్లు. ఏందిదంతా. సడే!

నిద్రోదామని బాషాకుపోతే ఇరవై నలుగురం. తలకాయలమీద కాళ్ళూ కాళ్ళమీద తలకాయలూ, మా అందరిమీదా దాగుడుమూత లాడుతాయి ఎలకలూ. ఆ ఎలుకల్ని వేటాడుతుంది నీ పెంపుడు పిల్లి. ఎప్పుడో దాన్ని సంపేత్తారు మావోళ్ళు!

ఆఖరి పాయింటు! ఇదన్నిటికన్నా ముఖ్యం. ఏంటంటే లీవు ఇవ్వడం అంటే అయ్యోర్ల యదవముండలు పత్తి పెట్టినట్టుగానా మొన్న మాత్రం షిల్లాంగు కాన్వాయి పోతే రెండు రోజులున్నాం గందా? రెండు గంటలైనా లీవిచ్చారూ? ఆ ఖసియానీ గుంటలు గుడ్లు తిప్పుకుంటూ పోతూంటే లారీవిడిసి పోడానికి వీల్లేదాయె. గుండెల్లో కులాసా గుండె ల్లోనే కూరుకుపోయింది అన్నాను. ఇంకా యేం సెవాల్లేద్దామా అని ఆలో చిత్తుండా........

"ఇంతేనా లబ్ధికే?" అన్నాడు క్యాప్టెన్.

"ఇంతేనా!" అని ఆశ్చర్యపోయాను. "ఇంతే సార్" అని మెల్లిగా అన్నాను.

"సరే!"అన్నాడు క్యాప్టెను. "నువ్వో గురిగింజంతటివాట్ని గోపురా లంతటివిగా అనుకోకూడదు. ఈ సూదిపోట్లందరికీ ఉన్నాయి. మరవ వాకు, మనం యుద్ధం మధ్యలో ఉన్నాం! ఊ! ఉంకోటి మరవ్వాకు. ఇప్పుడు నువ్వాడిన మాటలు వెనకటి యుద్ధపు రోజుల్లో అన్నట్టయితే వెంటనే కాల్చిపారేశే వాళ్ళు విన్నూ. ఈసారి క్షమించాను. నువ్వు పోవొచ్చింక!"

"నామొగం వాలిపోయింది. తలకాయిమీద నడుత్తూ డ్రిల్లుచేతున్నట్టుగా తలకిందులైనాను. ఉల్టాచేద్దాం అనుకున్నోడ్ని నాకే ఉల్టా అయింది. కింద చూత్తూ ఎనక్కు తిరక్కుండా పోతుండా. 'సరే లబ్ధికా' అని మళ్ళీ పలక రించాడు క్యాప్టెను. సార్ అన్నాను. నీ గుండెల్లో లబ్ధిక అనడం ఉందా మానిందా" అన్నాడు. మాట్టాడకుండా యెల్లిపోయాను.

"లబ్ధికా అన్నా, నా క్యాప్టెన్ మంచోడే!"